# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 243 | పేజీలు: 4 | వెల: రూ.4/- | గురువారం 30 ఏప్రిల్ 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## సిఎం రేవంత్‌తో సీవీ ఆనంద్ భేటీ

**నేడు పదవీ విరమణ చేయనున్న ప్రస్తుత డిజిపి**

**రేపు బాధ్యతలు తీసుకోనున్న ఆనంద్**



**హైదరాబాద్, ఏప్రిల్ 29 (నమస్తే ఉదయం)**

తెలంగాణ నూతన డీజీపీగా నియమితులైన సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో భేటీ అయ్యారు. రాష్ట్ర శాంతిభద్రతల పరిరక్షణలో తనపై నమ్మకం ఉంచి డీజీపీగా బాధ్యతలు అప్పగించినందుకు సీఎంకు ఈ సందర్భంగా సీవీ ఆనంద్ కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో నేరాల నియంత్రణ, డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యం,పోలీస్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేసే అంశాలపై సీఎం ఈ సందర్భంగా పలు సూచనలు చేసినట్లు సమాచారం. గతంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా సమర్థవంతంగా పనిచేసిన అనుభవం ఉన్న సీవీ ఆనంద్, ఇపుడు రాష్ట్ర పోలీస్ బాస్ గా పగ్గాలు చేపట్టడంతో పోలీస్ శాఖలో సరికొత్త ఉత్సాహం కనిపిస్తోంది.సీఎం రేవంత్ రెడ్డి సీవీ ఆనంద్‌కు శుభాకాంక్షలు తెలుపారు. రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా విధులు నిర్వహించాలని సూచించారు. సీనియర్ ..మిగతా 2లో

### తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణ

# కార్యాచరణ వేగవంతం

## అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్

**తుమ్మిడిహట్టి నిర్మాణంలో.... కిషన్ రెడ్డి సాయం తీసుకోవాలి**

**తుమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలి**

**హైదరాబాద్, ఏప్రిల్ 29 (నమస్తే ఉదయం)**

తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణ కార్యాచరణ వేగవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే మహారాష్ట్రలో పెద్దగా ముంపు ప్రభావం ఉండదని సిఎం అన్నారు. ఒకవేళ ముంపు వాటిల్లితే పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ బ్యారేజ్‌పై అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టుపై రూ.11 వేల కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. తుమ్మిడిహట్టి బ్యారేజ్ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలంటూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సీఎం సూచించారు. ఇక్కడి నుంచి నీళ్లు తరలించడం సులవుగా ఉంటుందని అన్నారు. నీటి లభ్యత కూడా ఎక్కువేనని అన్నారు. అయితే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌వాల్ కుమార్‌రెడ్డి అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రాజెక్టు



నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలించి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించేందుకు భగీరథ ద్వారా ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఆర్వీ అసోసియేట్స్, ఐఐటీ హైదరాబాద్ సమిష్టిగా నాలుగు ప్రతిపాదనలు ప్రభుత్వం ముందుకు తెచ్చారని వివరించారు. ప్రతీ ప్రతిపాదనకు అయ్యే ఖర్చు, అనుకూల, ప్రతీకూలతలపై క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జరిగిన సమీక్షా సమావేశంలో దీనిపై సమగ్రంగా చర్చించినట్లు వెల్లడించారు. అధికారులు సూచించిన ప్రతిపాదనలను సిఎం పరిశీలించారని అన్నారు. మెడిగడ్డ, సుందిళ్ల, అన్నారం పునరుద్ధరణకు అవసరమైన పరీక్షలను వర్షాకాలం లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

### తెలంగాణలో రైతుబంధు పడ్తలేదు కానీ

## రాహుల్ బంధు మాత్రం జోరుగా నడుస్తోంది : కేటీఆర్



**హైదరాబాద్, ఏప్రిల్ 29 (నమస్తే ఉదయం)**

రైతుల మీద ప్రేమ ఉంటే రైతుభరోసాను వాయిదాలుగా ఎందుకు ఇస్తున్నారన్న కేటీఆర్ - కాంగ్రెస్ పార్టీ మోసం చేసి అధికారంలోకి వచ్చిందని మండిపాటు - బీఆర్ఎస్‌లో చేరిన పలువురు బీజేపీ, కాంగ్రెస్ శ్రేణులు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మోసం చేసి అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి స్పీచ్‌లు, డైలాగ్‌లు ఇవ్వడం తప్ప తెలంగాణలో ఏ వర్గానికి న్యాయం చేయలేదని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ శ్రేణులు బీఆర్ఎస్‌లోకి చేరారు. అందరికీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేటీఆర్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతుబంధు సరిగా ఎందుకు రావట్లేదని ప్రశ్నించారు. రైతులకు యూరియా ఎందుకు దొరకట్లేదని నిలదీశారు. రేవంత్ రెడ్డికి రైతుల మీద ప్రేమ ఉంటే రైతుభరోసా నిధులు వాయిదాలుగా ఎందుకు ఇస్తున్నారని కేటీఆర్ నిలదీశారు.

"గత పదేళ్ల బీఆర్ఎస్ కాలంలో రూ.2.80 లక్షల కోట్ల అప్పు చేస్తే సీఎం రేవంత్ రెడ్డి రెండున్నరేళ్లలోనే ..మిగతా 2లో

## కవితకు 'టీఆర్ఎస్' షాక్

**పార్టీ పేరును రిజిస్టర్ చేయవద్దని ఈసీకి లేఖ!**

**ఈసీకి తెలంగాణ రాజ్య సమితి అధ్యక్షుడి లేఖ**

**2023లోనే తెలంగాణ రాజ్య సమితి (టీఆర్ఎస్)ని రిజిస్టర్ చేయించినట్లు వెల్లడి**

**టీఆర్ఎస్ పేరుతో మరో పార్టీని రిజిస్టర్ చేస్తే తనకు నష్టం జరుగుతుందని వెల్లడి**

**హైదరాబాద్, ఏప్రిల్ 29 (నమస్తే ఉదయం)**



తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పార్టీ అధినేత్రి కవితకు తెలంగాణ రాజ్య సమితి (టీఆర్ఎస్) పార్టీ అధ్యక్షుడు తుపాకుల బాలరంగం షాకిచ్చారు. కేసీఆర్ స్థాపించిన తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా మారడంతో బాలరంగం తన పార్టీని 2023లో రిజిస్టర్ చేయించారు. ఈ నేపథ్యంలో కవిత 'టీఆర్ఎస్' పార్టీని రిజిస్టర్ చేయవద్దని, అలా చేస్తే తన పార్టీకి నష్టం జరుగుతుందని ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. తన టీఆర్ఎస్ పార్టీని ఎన్నికల సంఘం 2023లో రిజిస్టర్ చేసినట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్యాస్ సిలిండర్ గుర్తుతో పది నియోజకవర్గాల్లో పోటీ చేసినట్లు వెల్లడించారు. సిద్దిపేట జిల్లాకు చెందిన తుపాకుల బాలరంగం 'టీఆర్ఎస్' సంక్షిప్త నామంతో పార్టీని స్థాపించారు. బహుజనులకు రాజ్యాధికారం లక్ష్యంగా పార్టీని స్థాపించారు. కవిత నాలుగు రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పేరుతో పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే. పాతికేళ్ల క్రితం కేసీఆర్ స్థాపించిన టీఆర్ఎస్ సంక్షిప్త నామం వచ్చేలా ఆమె పార్టీని ప్రకటించారు.

## 'గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ హబ్‌గా హైదరాబాద్'

**హైదరాబాద్, ఏప్రిల్ 29 (నమస్తే ఉదయం)**

హైదరాబాద్‌ను 'గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ హబ్'గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ)ను కేవలం 'బ్యాక్ ఆఫీస్' ఆపరేషన్లకే పరిమితం కాకుండా... స్ట్రాటెజిక్ ఇన్నోవేషన్స్, హై వాల్యూ ప్రొడక్టివిటీకి కేంద్రాలైన గ్లోబల్ వాల్యూ సెంటర్లు(జీవీసీ)గా మార్చేలా కాంప్రహెన్సివ్ రోడ్డు మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నామన్నారు.

ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బ్రూయింగ్ కంపెనీ హైనెకెన్ నానక్ రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో 'హైనెకెన్ బిజినెస్ సర్వీసెస్ ఇండియా' పేరిట 76వేల చ.అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన జీసీసీని బుధవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ..మిగతా 2లో





### హైదరాబాద్ మెట్రో ఇక

# తెలంగాణ ప్రభుత్వానిదే

**మెట్రో ఫేజ్-2కు మార్గం సుగమం**

**ఎల్ అండ్ టీతో పూర్తయిన షేర్ల కొనుగోలు ఒప్పందం ప్రక్రియ**

**హైదరాబాద్, ఏప్రిల్ 29 (నమస్తే ఉదయం)**

హైదరాబాద్ మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా స్వాధీనం చేసుకుంది. పలు చర్చల అనంతరం లార్సన్ అండ్ టూబ్రో లిమిటెడ్, హైదారాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ సంస్థలతో షేర్ల కొనుగోలు ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం ఎల్‌టీఎంఆర్‌హెచ్‌ఎల్‌కు ఉన్న వంద శాతం షేర్లను రూ.1,461.47 కోట్ల ఈక్విటీ విలువకు ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఈ ఒప్పందంపై హెచ్‌ఎంఆర్‌ఎల్ తరఫున ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, ఎల్‌అండ్‌టీ లిమిటెడ్ తరఫున డీకే సేన్, హెచ్ ఎంఆర్‌ఎల్ తరఫున కేవీబీ రెడ్డి సంతకాలు చేశారు.

మెట్రో ప్రభుత్వ పరం : ఎల్ అండ్ టీ కంపెనీ నుంచి మెట్రో రైలును స్వాధీనం చేసుకునే ఒప్పందానికి ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎల్ అండ్ టీ ఛైర్మన్, ఎండీ ఎస్.ఎన్.సుబ్రహ్మణ్యన్ మర్యాదపూర్వకంగా ..మిగతా 2లో

## తెలంగాణలో టెన్త్ ఫలితాలు విడుదల

## బాలికలదే పైచేయి

**తెలంగాణ పదో తరగతి ఫలితాలు విడుదల, 95.15 శాతం ఉత్తీర్ణత**

**ఫలితాల్లో బాలికలదే పైచేయి, 96.26 శాతం మంది పాస్**

**తొలిసారిగా వాట్సాప్ ద్వారా ఫలితాలు పొందే సౌకర్యం**

**ఈ ఏడాది నుంచి గ్రేడ్లకు బదులుగా సబ్జెక్టుల వారీగా మార్కులు**

**సుమారు 5.28 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు**

2లో..

# హైదరాబాద్ మెట్రో ఇక తెలంగాణ ప్రభుత్వానిదే

మొదటి పేజీ తరువాయి...

కలుసుకున్నారు. పలు అంశాలపై సిఎం రేవంత్ రెడ్డి సుబ్రహ్మణ్యన్ మధ్య చర్చలు జరిగాయి. అనంతరం మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది.

షేర్ల కొనుగోలు ఒప్పందం : హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-1ను హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ ద్వారా స్వాధీనం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే నిర్ణయించింది. ఎల్ అండ్ టీ తో గత కొద్ది రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం సంప్రదింపులు నిర్వహించింది. ఈ నేపథ్యంలో హెచ్ఎంఆర్ఎల్ ఛైర్మన్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, మెట్రోపాలిటన్ ఏరియా, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, ఎల్ అండ్ టీ, హెచ్ఎంఆర్ఎల్ ప్రతినిధులు ఇవాళ రాష్ట్ర సచివాలయంలో సమావేశమయ్యారు. సమావేశంలో లార్సన్ అండ్ టూబ్రో లిమిటెడ్, మెట్రో రైల్ హైదరాబాద్ లిమిటెడ్



సంస్థలతో షేర్ల కొనుగోలు ఒప్పందం కుదుర్చుకున్నారు.

ట్రాన్సాక్షన్ అడ్వైజర్‌గా ఐడీబీఐ : ఈ ఒప్పందం ప్రకారం ఎల్ అండ్ టీ హామీతో హెచ్ఎంఆర్ఎల్‌పై ఉన్న రూ. 13,538.53 కోట్ల అప్పును (2026, ఏప్రిల్ 30వ తేదీ నాటికి) తెలంగాణ ప్రభుత్వం హామీతో రీఫైనాన్స్ చేశారు. ఈ లావాదేవీకి ట్రాన్సాక్షన్ అడ్వైజర్‌గా ఐడీబీఐ కేపిటల్ వ్యవహరించగా, లీగల్ అడ్వైజరీ సేవలను సరఫ్ అండ్ పార్ట్నర్స్ సంస్థ అందించింది.

సుమారు 86 కోట్ల మంది ప్రయాణాలు : హైదరాబాద్‌లో ఎల్అండ్‌టీ, మెట్రో రైల్ హైదరాబాద్ లిమిటెడ్ సంస్థ 2017, నవంబర్ నుంచి మూడు కారిడార్లలో మొత్తం 69 కిలోమీటర్ల నెట్‌వర్క్‌తో హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్--1ను నిర్మించి నిర్వహిస్తోంది. మెట్రోలో ప్రస్తుతం రోజుకు సుమారు 4.50 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు కొనసాగిస్తున్నారు. మెట్రో ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు సుమారు 86 కోట్ల ప్రయాణాలు నమోదయ్యాయి. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్--1ను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంతో ఫేజ్--1, ప్రతిపాదిత ఫేజ్--2 నెట్‌వర్క్ రూపకల్పన, పనులు, ప్రణాళిక, అమలు, సేవల అమలు సమన్వయం సాధ్యమవుతుంది. భవిష్యత్‌లోనూ హైదరాబాద్ నగరానికి మరింత సమగ్ర, ఆధారపడదగిన, ప్రయాణికులకు అనుకూలమైన మెట్రో రైలు నెట్‌వర్క్ ఏర్పడుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

# తెలంగాణలో రైతుబంధు పడ్తలేదు కానీ రాహుల్ బంధు మాత్రం జోరుగా నడుస్తోంది : కేటీఆర్

మొదటి పేజీ తరువాయి...

రూ.3.70 లక్షల కోట్ల అప్పు చేశారు. మరి ఈ పైసలన్నీ ఎవరికి వెళ్లాయి. రైతుబంధు పడ్తలేదు. రాహుల్ బంధు మాత్రం జోరుగా నడుస్తోంది. ఎన్నికల ముందు దానవీర శూర కర్ణ, ఏదీ కావాలంటే అది ఇస్తామన్నారు. ఇప్పుడు కుంభకర్ణ. ఎలక్షన్ల ముందు పాలమూరు బిడ్డ. ఇప్పుడేమో పాలమూరు ప్రాజెక్టును పట్టించుకోని బిడ్డ. ఎందుకు ఈయన ముఖ్యమంత్రిగా ఉండి ఏం లాభం ఈ రాష్ట్రానికి. నాగర్‌కర్నూల్‌లోని రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నారు. రైతుల ధాన్యం వానకు తడిసి వారిని చూసి బాధనిపిస్తలేదా? ఈ అంశాలపై మేం ప్రశ్నిస్తుంటే ఆయనకు సంగీతంలాగా ఉ ఒదటా. పైశాచిక ఆనందం వస్తుందని అంటున్నారు" - కేటీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

గుండెల్లో దమ్ము ఉండాలి : రైతుబంధు, దళితబంధు వంటి పథకాలు తేవాలంటే గుండెల్లో దమ్ము ఉండాలని కేటీఆర్ అన్నారు. ఎస్సీ, ఎస్టీల ఇందిరమ్మ ఇళ్లకు రూ.6 లక్షలు ఇస్తామని చెప్పి మోసం చేశారని మండిపడ్డారు. వైఎస్ఆర్ తెచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తమ ప్రభుత్వం కొనసాగించిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మా ప్రభుత్వంలో కూడా తప్పులు జరిగాయి : రైతుల మీద ప్రేమ ఉంటే రైతుభరోసాను వాయిదాలుగా ఎందుకు ఇస్తున్నారని కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ ఉదారంగా రైతుబంధు ఇస్తే రైతులు పుల్లవిరుపుగా మాట్లాడారన్న ఆయన ఎవరు వచ్చినా రైతుబంధు ఆగదని గతంలో కొందరు మాట్లాడారన్నారు. ఇవాళ రైతుబంధు సరిగా ఎందుకు రావట్లేదు, యూరియా ఎందుకు దొరకట్లేదు? అని ప్రశ్నించారు. అన్నీసరిగా అందినప్పుడు కేసీఆర్ విలువ మీకు తెలియలేదని, గత ప్రభుత్వంలో ఏమీ తప్పులు జరగలేదని తాను అనటం లేదన్నారు. దెబ్బమీద దెబ్బ తగిలితే పార్టీ శ్రేణుల్లో నిరుత్సాహం రావటం సహజమన్నారు. ఓటమి తర్వాత 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారారని ఒక్క ఎంపీ సీటు గెలవలేకపోయామని అన్నారు.

# గద్వాల జిల్లాలో ప్రతిభ చాటిన విద్యార్థులు

### కేజీబీవీ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29 (నమస్తే ఉదయం)**



బుధవారం వెలువడిన పదో తరగతి వార్షిక ఫలితాల్లో జిల్లాలోని కేజీబీవీ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. గద్వాల మండలం గోనుపాడు కేజిబీవీలో మొత్తం 40 మంది విద్యార్థినిలకు గాను 39మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించారు. ఒకరు ఫేయిల్ అయ్యారు. వి.దీక్ష 574 అత్యధిక మార్కులు సాధించి టాపర్ గా నిలిచిందని ఎస్ఒ తెలిపారు. కేటిదొడ్డి కేజీబీవీ పాఠశాలల్లో నూరుశాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు, కె.విజయమ్మ 562 మార్కుల తో స్కూల్ టాపర్ గా నిలిచింది అని ఎస్ఓ పద్మ తెలిపారు. దరూర్ మండల కేంద్రంలోని కేజీబీవీలో 40 విద్యార్థినులకు గాను 40 మంది విద్యార్థినులు ఉత్తీర్ణ సాధించారు.

# పదిలో జిల్లాకు 29వ స్థానం

### 93.93 శాతం ఉత్తీర్ణత - మళ్లీ బాలికలదే హవా

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29(నమస్తే ఉదయం)**

పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. మధ్యాహ్నం 2 గంటలకు బషీర్‌బాగ్‌లోని ఎస్సీఈఆర్టీ ప్రాంగణంలో ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు ఈ ఫలితాలను విడుదల చేశారు.

**పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటిన జిల్లా విద్యార్థులు**

పది' ఫలితాల్లో జోగులాంబ గద్వాల జిల్లా విద్యార్థులు 93.93 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రస్థాయిలో 29వ స్థానంలో నిలిచింది. గత ఏడాది 26వ స్థానంలో ఉన్న జిల్లా ఈ సారి 29వ స్థానానికి చేరుకుంది. గత ఏడాది 91.74 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులుగా కాగా ఈ యేడాది 1.19 శాతం ఉత్తీర్ణత పెరిగింది. జిల్లాలో మొత్తం 8,037 మంది విద్యార్థుల పరీక్షలు రాయగా వారిలో 7,549 మంది ఉత్తీర్ణులయ్యారు. 488 మంది విద్యార్థులు పెయిల్ అయ్యారు.





**గొనుపాడు కెజిబివి దీక్ష 574**

3,847 మంది బాలురు పరీక్షలకు హాజరుకాగా 3,548 మంది పాస్ అయ్యారు. 4,190 మంది బాలికలు పరీక్షలు రాయగా వారిలో 4,001 మంది ఉత్తీర్ణులయ్యారు. జిల్లాలో 95.49 శాతం మంది బాలికలు, 92.23 శాతం బాలురు ఉత్తీర్ణులయ్యారు

**పదిలో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలలు**

బుధవారం ప్రకటించిన పదో తరగతి వార్షిక ఫలితాల్లో గద్వాలలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పలువురు మంచి మార్కులు సాధించగా, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు కూడా మెరుగైన ఫలితాలు సాధించారు. గద్వాలలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయం సాధించారని ఆ పాఠశాల హెచ్ఎం బి.విష్ణు తెలిపారు. 212 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా 172 మంది ఉత్తీర్ణులయ్యారని, 81 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. జి.మౌనిక అనే విద్యార్థిని 569 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచిందని, జిల్లా స్థాయి ప్రభుత్వపాఠశాలలో రెండవ ర్యాంకు సాధించడం పట్ల హెచ్ఎం, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# 'గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ హబ్‌గా హైదరాబాద్'

మొదటి పేజీ తరువాయి...

మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... హైనెకెన్ లాంటి దిగ్గజ సంస్థలు హైదరాబాద్‌ను ఎంచుకోవడం ఇక్కడి ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, రెడీ టూ కొలాబరేట్, రాష్ట్ర ప్రభుత్వ ప్రగతిశీల విధానాలకు, పారిశ్రామిక ప్రగతికి నిదర్శనమన్నారు.

హైదరాబాద్‌ను కేవలం ఐటీ డెస్టినేషన్‌గా కాకుండా, ప్రపంచ శ్రేణి వ్యాపార పరిష్కారాలకూ చిరునామాగా మారుతోందన్నారు. అంతర్జాతీయ ఐటీ దిగ్గజాల మొదలు... మ్యానుఫ్యాక్చరింగ్, కన్స్యూమర్ గూడ్స్ కంపెనీల వరకు తమ వ్యూహాత్మక కేంద్రాల ఏర్పాటు కోసం హైదరాబాద్‌నే మొదటి ప్రాధాన్యతగా ఎంచుకుంటున్నాయన్నారు. ఆ జాబితాలో 150 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన హైనెకెన్ కూడా చేరడం వల్ల ప్రపంచ పటంలో 'తెలంగాణ బ్రాండ్' మరింత విశ్వవ్యాప్తమవుతుందన్నారు. మరిన్ని అంతర్జాతీయ సంస్థలను ఆకర్షించేలా 'రెడీ టూ వర్క్ ఫోర్స్', ఇన్నోవేషన్ ఎకో సిస్టం బలోపేతంపై ప్రధానంగా దృష్టి సారించామన్నారు.

తెలంగాణను కేవలం ఒక ఉత్పాదక కేంద్రంగానే కాకుండా, గ్లోబల్ నాలెడ్జ్ ఎకానమీలో కీలక భాగస్వామిగా నిలబెట్టాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. తాజాగా ప్రారంభమైన హైనెకెన్ జీసీసీ... ఫైనాన్స్, డిజిటల్, టెక్నాలజీ, అనలిటిక్స్ రంగాల్లో గ్లోబల్ సర్వీసులను అందించే ఒక స్ట్రాటజిక్ సెంటర్ గా పనిచేస్తుందన్నారు. ప్రస్తుతం 300 మందికి పైగా నిపుణులకు ఇక్కడ ఉపాధి లభిస్తుందని, రాబోయే రోజుల్లో ఈ సంఖ్య 1600కు చేరుకుంటుందన్నారు.

హైనెకెన్ స్ఫూర్తితో తెలంగాణ పారిశ్రామికాభివృద్ధిలో భాగస్వామ్యమయ్యేందుకు ముందుకు రావాలని అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, హైనెకెన్ ఎగ్జిక్యూటివ్ బోర్డ్ మెంబర్/సీఎఫ్ వో హెరాల్డ్ వాన్ డెన్ బ్రోక్, చీఫ్ పీపుల్ ఆఫీసర్ యోలాండా తలామో, చీఫ్ డిజిటల్ అండ్ టెక్నాలజీ ఆఫీసర్ రోనాల్డ్ డెన్ ఎల్జెన్, హేనెకెన్ బిజినెస్ సర్వీసెస్ సీనియర్ డైరెక్టర్ ఆకోస్ మగ్యారీ, యూబీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ వివేక్ గుప్తా, చీఫ్ కార్పోరేట్ అఫైర్స్ ఆఫీసర్ గరీమా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌తో సీవీ ఆనంద్ భేటీ

మొదటి పేజీ తరువాయి...

ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ (1991 బ్యాచ్)ను డీజీపీగా నియమిస్తూ సీఎస్ కే.రామకృష్ణారావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుత డీజీపీ బి.శివధర్‌రెడ్డి ఏప్రిల్ 30న పదవీ విరమణ పొందనున్నారు. ఈ క్రమంలోనే మే 1న సీవీ ఆనంద్ నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించనున్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ కేడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారుల్లో సీవీ ఆనంద్ అత్యంత సీనియర్ ఐపీఎస్ అధికారి. ఇటీవలే యూపీఎస్సీ డీజీపీ పోస్టుకు అర్హులైన ఐపీఎస్‌ల జాబితాను రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం పంపిన విషయం తెలిసిందే. అందులో సీవీ ఆనంద్‌తోపాటు 1994 బ్యాచ్‌కు చెందిన వినాయక ప్రభాకర్ ఆప్టే, సౌమ్యామిశ్రా పేర్లు ఉన్నాయి. అయితే ఈ ముగ్గురిలో సీవీ ఆనంద్ అత్యంత సీనియర్ కావడంతో డీజీపీ హెడ్ ఆఫ్ పోలీస్ ఫోర్స్(-హెచ్ఓపీఎఫ్)గా నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి డీజీపీలు నియమితులైన అందరూ తొలుత ఇంచార్జి డీజీపీగాలు బాధ్యతలు నిర్వహించగా సీవీఆనంద్ మాత్రం పూర్తిస్థాయి డీజీపీగా నియమితులు కావడం గమనార్హం. డీజీపీగా 2028 జూన్ వరకు సీవీ ఆనంద్ కొనసాగనున్నారు.

# పదో తరగతి ఫలితాలలో ఏకశిలా పబ్లిక్ స్కూల్ జనగామ ప్రభంజనం

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ (నమస్తే ఉదయం)**





బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో ఏకశిలా పబ్లిక్ స్కూల్ జనగామ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి వంద శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లా స్థాయిలో ఉన్నత స్థానంలో నిలిచారు. ఉత్తమ ఫలితాలను సాధించి పాఠశాలను జిల్లా స్థాయిలో నిలిపిన విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను, సహకరించిన తల్లిదండ్రులను పాఠశాల సెక్రటరీ సి.ఉపేందర్ రెడ్డి, డైరెక్టర్ ఇందిరా అభినందించారు. ఏకశిలా పబ్లిక్ స్కూల్ జనగామ విద్యార్థులు ఆత్మకూరి రమ్య (583/600), ఐల శ్రీ మహాలక్ష్మి (582), గర్దాసు రామ్ చరణ్ (581), దూసరి కీర్తి (581), కుర్రెము అక్షయ శ్రీ (578), గంగిడి సాయి భావన(577), గోపిశెట్టి సహర్ష్ (576), బెహరా లక్ష్మీ ఆకృతి (576), బైరగోని మోక్ష (575), కమటం సుకృత శ్రీ (575), కొయ్యడ రిషిక శ్రీ (573), చాపల శ్రీజ (572), మంగ దివ్య (572), మాల్యా భాను ప్రసాద్(571), పింగిలి ప్రణీత్ రెడ్డి (571), ఆల్లా అనిరుద్ రెడ్డి (571), బక్క మనస్విని (570), రెండేడ్ల గోమంత్ రెడ్డి (570) ఉత్తమమైన మార్కులు సాధించారని ఒక ప్రకటనలో తెలిపారు.

# వడ్ల కొనుగోలు సెంటర్ ప్రారంభం

### కొత్తపాలెంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ యార్డు ఛైర్మన్

గద్వాల: ధరూర్ మండల కొత్తపాలెం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామకృష్ణ, కేటిదొడ్డి మండల నాయకులు ఉరుకుందు, నాయకులు నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

**చింతరేవులలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం**

ధరూర్ మండలం చింతరేవుల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం మండల నాయకులు ప్రభాకర్ గౌడ్, ఈశ్వర్, ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. రైతుల సంక్షేమం కోసం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు





కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు ధాన్యాన్ని బాగా ఆరబెట్టి, ప్రభుత్వం సూచించిన తేమ శాతంతో కేంద్రానికి తీసుకురావాలని కోరారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన డబ్బులను నేరుగా రైతుల ఖాతాల్లోనే జమ చేస్తామని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తూకం యంత్రాలు, గన్ని బ్యాగులు మరియు ఇతర కనీస వసతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ స్వరూప, మండల అధ్యక్షురాలు లక్ష్మీ, ఐకేపీ సెంటర్ నిర్వాహకులు,లక్ష్మీ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణలో టెన్త్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్, ఏప్రిల్ 29 (నమస్తే ఉదయం)**

తెలంగాణలో పదో తరగతి పరీక్షల ఫలితాలను విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 95.15 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్టు అధికారులు ప్రకటించారు. సీనియర్ నేత కే. కేశవరావు ఈ ఫలితాలను అధికారికంగా విడుదల చేశారు.

ఎప్పటిలాగే ఈసారి కూడా ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. బాలికలు 96.26 శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలురు 94.07 శాతంతో కాస్త వెనుకబడ్డారు. మార్చి 14 నుంచి ఏప్రిల్ 13 వరకు జరిగిన ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5,28,239 మంది విద్యార్థులు హాజరయ్యారు.

ఫలితాల్లో ములుగు జిల్లా 99.30 శాతంతో రాష్ట్రంలోనే అత్యధిక ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలవగా, 89.23 శాతంతో హైదరాబాద్ జిల్లా అత్యల్ప ఉత్తీర్ణతతో చివరి స్థానంలో నిలిచింది. సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 99.10 శాతం ఉత్తీర్ణత నమోదవడం విశేషం. ఇక మీడియంల వారీగా చూస్తే.. ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు 95.86 శాతంతో సత్తా చాటగా, తెలుగు మీడియంలో 89.14 శాతం, ఉర్దూ మీడియంలో 86.71 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు.

ఈ ఏడాది విద్యాశాఖ రెండు కీలక మార్పులు చేసింది. గతంలో మాదిరిగా గ్రేడ్లు కాకుండా, ఈసారి సబ్జెక్టుల వారీగా మార్కులను వెల్లడించారు. అంతేకాకుండా, విద్యార్థుల సౌలభ్యం కోసం తొలిసారిగా వాట్సాప్ ద్వారా ఫలితాలు తెలుసుకునే సదుపాయాన్ని కల్పించారు. తమ ఫలితాలను పొందాలనుకునే వారు 80969 58096 అనే వాట్సాప్ నెంబర్‌కు 'ఎఆ' అని మెసేజ్ పంపితే చాలు, వివరాలు వస్తాయి. వాట్సాప్‌తో పాటు అధికారిక వెబ్‌సైట్లలో కూడా విద్యార్థులు తమ మార్కుల మెమోలను చూసుకోవచ్చని అధికారులు తెలిపారు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు సులభంగా ఫలితాలను తెలుసుకునే వీలు కలిగింది. మరోవైపు, ఫలితాలపై రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు రేపటి నుంచి మే 15 వరకు అవకాశం కల్పించారు. అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను జూన్ 5 నుంచి 12 వరకు నిర్వహించనుండగా, ఈ పరీక్షల ఫీజు చెల్లింపునకు మే 14వ తేదీని ఆఖరి గడువుగా నిర్ణయించారు.

### శంషాబాద్ ఎయిర్ పోర్ట్ రోడ్డులో గగన్ పహాడ్ వద్ద జింజర్ హోటల్‌ను ప్రారంభించిన

# ఇండియన్ హోటల్స్ కంపెనీ ప్రతినిధులు



గగన్ పహాడ్ లోని జింజర్ హోటల్



మోహిత్ జడేజా



దీపికా రావు

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 29 (నమస్తే ఉదయం)**


భారత దేశంలో అతి పెద్ద హస్పిటాలిటీ సంస్థ అయిన ఇండిఇయన్ హోటల్స్ కంపెనీ శంషాబాద్ ఎయిర్ ఫోర్ట్ రోడ్డులోని గగన్ పహాడ్ వద్ద బుధవారం జింజర్ హోటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇండియన్ హోటల్స్ కంపెనీ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, న్యూ బిజినెస్ హోటల్ ఓపెనింగ్స్ అయిన దీపికా రావు మాట్లాడుతూ, నగరంలో జింజర్ బ్రాండ్ హోటల్ ప్రారంభించడం ద్వారా హైదరాబాద్ లో స్థానం సంపాదించినట్లు అయ్యిందన్నారు. 118 గదులతో ఉన్న హోటల్ లో సిగ్నేచర్ క్యూమిన్ అల్ డే డైనింగ్ రెస్టారెంట్ సౌకర్యం ఉందన్నారు. హోటల్ లో ఫిట్నెస్ సెంటర్, సమావేశాలు నిర్వహించుకోవడానికి సౌకర్యవంతమైన హాల్ ఉన్నాయన్నారు. నిమంత్రన్ క్యాటరింగ్ మేనేజింగ్ డైరెక్టర్ మోహిత్ జడేజా మాట్లాడుతూ, జింజర్ హోటల్ ద్వారా నగర ప్రజలకు ఆతిధ్యం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. అంతర్జాతీయ స్థాయి నగరం గా పేరు గాంచిన నగరంలో జింజర్ హోటల్ ను ఏర్పాటు చేయడం ద్వారా దేశ విదేశీ కంపెనీల ప్రతినిధులకు సౌకర్యవంతమైన ఆతిధ్యాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు. సరళమైన విలాసవంతమైన సేవలను జింజర్ హోటల్ ద్వారా అందించడం జరుగుతుందన్నారు.


రాంఘర్ చౌరస్తాలో ఉన్న పిస్తా హౌస్ హోటల్ లో తనిఖీలు చేస్తున్న రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ స్వాతీ

## హోటళ్లు, లాడ్జ్ లు, దుకాణాలలో చిన్నారుల చేత పనులు చేయించవద్దు : డాక్టర్ స్వాతి

**బుద్వేల్, ఏప్రిల్ 29 (నమస్తే ఉదయం)**

హోటళ్లు, లాడ్జు, దుకాణాలలో బాల కార్మికుల చేత పనులు చేయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ స్వాతి అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో బాగంగా బుధవారం రాజేం ద్రనగర్ సర్కిల్ ఆరాంఘర్ చౌరస్తా లో గల పిస్తా హౌజ్ లో ఆమె తనిఖీలు నిర్వహించారు. హోటల్ లో బాలకార్మికులు పనిచేస్తున్నారా.. అని ఆరా తీశారు. చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సంతోష, రాజేంద్రనగర్ ఎస్ఐ రాజ్ కుమార్, కమ్యూనిటి ఆర్గనైజర్ లక్ష్మణ్ సిబ్బంది ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. హోటల్ లో పనిచేస్తున్న వారి ఆధార్కార్డులను పరిశీలించారు. బాలకార్మికుల చేత పనులు చేయించుకోవద్దని, బాలల అక్రమ రవాణ నేరమని, బాలల పై వేదింపులకు పాల్పడితే చర్యలు తీసుకోవడం జరుగుందని హోటల్ నిర్వాహకులకు అవగాహన కల్పించారు. చిన్నారుల రక్షణ కు సంబందించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. చిన్నారుల భద్రత, సంక్షేమం కోసం ఇటువంటి తనిఖీలు నిరంతరం చేయడం జరుగుతుందన్నారు.


హోటల్ లో తనిఖీలు చేస్తున్న డాక్టర్ స్వాతీ

## పదవ తరగతి ఫలితాల్లో విజయదుందుబి మోగించిన ఏకైక నెం.1 పాఠశాల


**విద్యార్థి టి.అభిరామ్ 591/600**

**చెనుగోనిపల్లి జాహ్నవి 586/600**

**మనశ్విని 585/ 600**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29(నమస్తే ఉదయం)**

పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో గద్వాల పట్టణంలోని ఆగస్త్య పబ్లిక్ స్కూల్ విజయదుందుబి మోగించింది. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో గద్వాల పట్టణంలోని ఆగస్త్య పబ్లిక్ స్కూల్ విద్యార్థులు జిల్లా మొదటి, రెండు, మూడవ ర్యాంకులు సాధించారు విద్యార్థి టి.అభిరామ్ 591/600, చెనుగోనిపల్లి జాహ్నవి 586/600, మనశ్విని 585/ 600, మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని స్కూల్స్ ప్రిన్సిపల్ స్వప్న, కరస్పాండెంట్ జి. కృష్ణప్రసాద్ డైరెక్టర్ లు తెలిపారు. మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులకు శుభాభినందనలు తెలిపారు.




### ఎం బి ఎ మానవ వనరుల విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పామెన సౌమిక ను ప్రశంసా పత్రం తో అభినందించిన సోమాజిగూడ విల్లా మేరీ కళాశాల అధ్యాపకులు

**బుద్వేల్, ఏప్రిల్ 29 (నమస్తే ఉదయం)**



ఉత్తమ విద్యార్థిగా ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న పామెన సౌమిక

లక్ష్మిగూడ వాంబే కాలనీ వాస్తవ్యులు పామేన ప్రవీణ్ కుమార్ కుమార్తె పామెన సౌమిక సోమాజిగూడ లోని విల్లా మేరీ కళాశాలలో ఎంబీఏ ( హెచ్ఆర్ ) ద్వితీయ సంవత్సరం చదువుతుంది. ఆమె ద్వితీయ సంవత్సరం లోని సెమిస్టర్ లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందున బుధవారం కళాశాల అధ్యాపకులు పామెన సౌమిక ను అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందచేశారు.

## రాజేంద్రనగర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల టాపర్ లు వీరే

**బుద్వేల్, ఏప్రిల్ 29 (నమస్తే ఉదయం):**


ఎ మహేష్


సభావత్ నందిని

10వ తరగతి పరీక్షా ఫలితాలలో రాజేంద్రనగర్ మండలం లోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బుధవారం వెలువడిన పరీక్షా ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి స్కూల్ టాపర్లుగా నిలిచారు. వారిలో అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన తెలుగు మీడియం విద్యార్థి ఎ మహేశ్ 548 మార్కులు సాదించి స్కూల్ టాపర్ గా నిలిచారు. ఇంగ్లీష్ మీడియం నుంచి చాందిని 521 మార్కులు సాదించి టాపర్ గా నిలిచారు. బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు మీడియం విద్యార్థి గౌసియా బేగం 475 మార్కులతో, ఇంగ్లీష్ మీడియం విద్యార్థి బి భవిత 496 మార్కులతో ప్రధమ వరుస లో నిలిచారు. గణేశనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి తెలుగు మీడియం కు చెందిన లక్ష్మీ ప్రసన్న 529 మార్కులతో ప్రధమ స్థానంలో నిలిచారు. మైలార్ దేవుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు మీడియం విద్యార్థినీ సమీరా 506 మార్కులతో ప్రధమ స్థానంలో, ఇంగ్లీష్ మీడియం విద్యార్థిని నవ్యశ్రీ 581 మార్కులతో ప్రధమ స్థానంలో నిలిచారు. ఎన్టీఆర్ నగర్ ఉర్దు మీడియం విద్యార్థి సైమ నిఖత్ 503 మార్కులతో ప్రధమ స్థానంలో నిలిచారు. పద్మశాలిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు మీడియం కు చెందిన హింధు 504 మార్కులతో, ఇంగ్లీష్ మీడియం కు చెందిన ఎం భార్గవి 581 మార్కులతో టాపర్ లుగా నిలిచారు. శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన తెలుగు మీడియం విద్యార్థి సుశాంత్ 466 మార్కులతో, ఇంగ్లీష్ మీడియం కు చెందిన సభావత్ నందిని 509 మార్కులతో స్కూల్ టాపర్లుగా నిలిచారు. రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు మీడియం విద్యార్థి పి అనురాధ 502 మార్కులతో, ఇంగ్లీష్ మీడియం విద్యార్థిని ఎం వైష్ణవి 518 మార్కులు సాదించి స్కూల్ టాపర్లుగా నిలిచారు.




## రంగారెడ్డి జిల్లా అధికారులు, ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ గా డాక్టర్ కే. రామారావు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29(నమస్తే ఉదయం)**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్ల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలపై రంగారెడ్డి జిల్లా ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ టి జి ఈ జేఏసీ మే నెల 5 తేదీన రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కొంగరకలాన్ లో జరగబోయే ఒకరోజు నిరాహార దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు 28 తేదీ న టీజీ జాక్ రంగారెడ్డి జిల్లా సన్నాహక సమావేశం టీజీవో భవన్ నాంపల్లి లో ఏర్పాటు చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 15.25 లక్షల ఉద్యోగుల, పెన్షనర్ల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, పి.ఆర్.సి, పెండింగ్ బిల్స్, ఇ.హెచ్.ఎస్ మరియు సి.పి.ఎస్ రద్దు లాంటి నాలుగు ప్రధాన డిమాండ్లతో పాటు ఇతర 64 పెండింగ్ అంశాలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ మే నెల ఐదవ తేదీన జరగబోయే ఒకరోజు నిరాహార దీక్ష కార్యక్రమానికి నాయకత్వ బాధ్యతలు టీజీవో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కె.రామారావు కు అప్పచెప్పుతూ మరియు వారిని మే 5వ తారీకున జరగబోయే కార్యక్రమానికి చైర్మన్ గా ఏకగ్రీవంగా ఆమోదించారు.ఈ సమావేశంలో టీఎన్జీవో బాధ్యులు యశ్వంత్, శ్రీనివాస్,గోపాల్ నాయక్, ,రంగయ్య, పి ఆర్ టి యు బాధ్యులు మహేందర్ రెడ్డి, ఎస్ టి యు బాద్యులు ప్రవీణ్ కుమార్, టీ జీవో బాధ్యులు శ్రీనేష్ కుమార్ నోరి, నూతన కంటి వెంకట్, టిఆర్ టి యం. రమేష్, జి టి ఏ బాద్యులు నరసింహ, టి జి ఓ బాద్యులు రేవతి, శాంతి శ్రీ, అనిత, మహేశ్వరి, రాకేష్, మసూద్ అలీ మరియు వివిధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే టీ ప్రకాష్ గౌడ్ ను సన్మానిస్తున్న లక్ష్మిగూడ హరిజన మాదిగ పొదుపు సంఘం సభ్యులు

## లక్ష్మిగూడ దళిత బస్తీ ప్రజలు ఐక్యంగా ఉండాలి

**ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్**

బుద్వేల్, ఏప్రిల్ 29 (నమస్తే ఉదయం) : లక్ష్మీగూడ దళిత బస్తీ లో ఉన్న సమస్యలను పరిష్కరిం చడానికి కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ అన్నారు. బుధవారం లక్ష్మీగూడ హరిజన మాదిగ పొదుపు సంఘం సభ్యులు ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ ను కలసి పలు సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ను సన్మానించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ, లక్ష్మీగూడ లోని మాదిగలంతా ఐక్యమత్యంగా ఉండాలని సూచించారు.

**నూతన కమిటీ**

లక్ష్మీగూడ హరిజన మాదిగ పొదుపు సంఘం అధ్యక్షులుగా కళ్లపల్లి జగదీశ్, ఉపాధ్యక్షులుగా దేవులపల్లి హరిబాబు, కార్యదర్శి దేవులపల్లి సికందర్, ఉప కార్యదర్శి సంగోళ్ల నర్సింగ్ రావు, దేవులపల్లి సునీల్, పాలకవర్గ సభ్యులుగా సల్లా శ్రీక్రిష్ణ, దేవులపల్లి భరత్ కుమార్, నాగపోగు సాయికుమార్ లు నియమితులైనారు.


విద్యార్థులతో కలిసి మాట్లాడుతున్న వేముల రామక్రిష్ణ

## తెలంగాణలో 10వ తరగతి పరీక్షా ఫలితాలు బేష్ : వేముల రామక్రిష్ణ

**బుద్వేల్, ఏప్రిల్ 29 (నమస్తే ఉదయం)**

తెలంగాణ రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షా ఫలితాలలో 95.15 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కావడం సంతోషకరమని తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామక్రిష్ణ అన్నారు. బుధవారం ఆయన రాజేంద్రనగర్ లో విద్యార్థులతో కలసి మాట్లాడారు. ఎవరైన పరీక్షా ఫలితాలలో తప్పినా, మార్కులు తక్కువ వచ్చిన చింతించవద్దని, త ల్లిదండ్రులు కూడా వారిని ఏమి అనవద్దని, ప్రోత్సహించే విదంగా ఉండాలని వేముల రామక్రిష్ణ సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షలను మొత్తం విద్యార్థులు 5,28,239 మంది రాయగా, వారిలో 4,97,312 మంది ఉత్తీర్ణులైనారన్నారు. ఉత్తీర్ణత లో బాలికలు 96.26 శాతం, బాలురు 94.07 శాతం ఉత్తీర్ణత సాదిం చారన్నారు. గత ఏడాది తో పోలిస్తే 2.37శాతం ఉత్తీర్ణత పెరిగిందన్నారు. బాలికలు పై చెయ్యి సాదించడం పట్ల వేముల రామక్రిష్ణ హర్షం చేశారు.

## 10వ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియం లో 61శాతం, ఇంగ్లీష్ మీడియంలో 82 శాతం విద్యార్థుల ఉత్తీర్ణత

**బుద్వేల్, ఏప్రిల్ 29 (నమస్తే ఉదయం)**

బుధవారం వెలువడిన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో రాజేం ద్రనగర్ మండలంలోని ప్రభుత్వ తెలుగు మీడియం పాఠశాలలో 61శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా, ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 82 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు, పాఠశాలల వారిగా ఉత్తీర్ణులైన వారి వివరాలను మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ వెల్లడించారు.

**తెలుగు మీడియం నుంచి :**

అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 26 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయగా వారిలో 21 మంది ఉత్తీర్ణులైనారు. ఐదు మంది ఫెయిల్ అయ్యారు.బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 24 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయగా వారిలో 14 మంది ఉత్తీర్ణులైనారు. 10 మంది ఫెయిల్ అయ్యారు.మైలార్ దేవుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 48 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయగా వారిలో 35 మంది ఉత్తీర్ణులైనారు. 13 మంది ఫెయిల్ అయ్యారు.ఎన్టీఆర్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఉర్దు మీడియం) లో 41 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయగా వారిలో 28 మంది ఉత్తీర్ణులైనారు. 13 మంది ఫెయిల్ అయ్యారు.పద్మశాలిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 32 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయగా వారిలో 17 మంది ఉత్తీర్ణులైనారు. 15 మంది ఫెయిల్ అయ్యారు.శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 28 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయగా వారిలో 12 మంది ఉత్తీర్ణులైనారు. 16 మంది ఫెయిల్ అయ్యారు.రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 51 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయగా వారిలో 29 మంది ఉత్తీర్ణులైనారు. 22 మంది ఫెయిల్ అయ్యారు.

**ఇంగ్లీష్ మీడియంలో....**

అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 50 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయగా వారిలో 42 మంది ఉత్తీర్ణులైనారు. ఎనిమిది మంది ఫెయిల్ అయ్యారు.బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 49 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయగా వారిలో 37 మంది ఉత్తీర్ణులైనారు. 12 మంది ఫెయిల్ అయ్యారు.గణేశ్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 66 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయగా వారిలో 55 మంది ఉత్తీర్ణులైనారు. 11 మంది ఫెయిల్ అయ్యారు.మైలార్దేవుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 92 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయగా వారిలో 74 మంది ఉత్తీర్ణులైనారు. 18 మంది ఫెయిల్ అయ్యారు.పద్మశాలిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 75 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయగా వారిలో 59 మంది ఉత్తీర్ణులైనారు. 16 మంది ఫెయిల్ అయ్యారు.శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 176 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయగా వారిలో 135 మంది ఉత్తీర్ణులైనారు. 41 మంది ఫెయిల్ అయ్యారు.రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 119 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయగా వారిలో 86 మంది ఉత్తీర్ణులైనారు. 33 మంది ఫెయిల్ అయ్యారు.

# రైతులు దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దు: మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు

**వడ్ల కొనుగోలు సెంటర్ ప్రారంభం**

**కొత్తపాలెంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ యార్డు చైర్మన్**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29(నమస్తే ఉదయం)**





ధరూర్ మండల కొత్తపాలెం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామకృష్ణ, కేటిదొడ్డి మండల నాయకులు ఉరుకుంద, నాయకులు నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

చింతరేవులలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

ధరూర్ మండలం చింతరేవుల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం మండల నాయకులు ప్రభాకర్ గౌడ్, ఈశ్వర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. రైతుల సంక్షేమం కోసం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు ధాన్యాన్ని బాగా ఆరబెట్టి, ప్రభుత్వం సూచించిన తేమ శాతంతో కేంద్రానికి తీసుకురావాలని కోరారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన డబ్బులను నేరుగా రైతుల ఖాతాల్లోనే జమ చేస్తామని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తూకం యంత్రాలు, గన్ని బ్యాగులు మరియు ఇతర కనీస వసతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ స్వరూప, మండల అధ్యక్షురాలు లక్ష్మీ, ఐకేపీ సెంటర్ నిర్వాహకులు,లక్ష్మీ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

**కొత్తకోట, ఏప్రిల్ 29(నమస్తే ఉదయం)**

మహబూబ్ నగర్ జిల్లా వెంకటాపురం గ్రామానికి చెందిన అనిత రమేష్ రెడ్డి ల కుమారుడు నర్వ మండలం చిన్న కడుమూరు గ్రామానికి చెందిన పద్మ వెంకటేష్ రెడ్డి దంపతుల కూతురు తో మహబూబ్ నగర్ లోని పద్మావతి బంకిట్ హాలులో జరిగిన నిశ్చితార్థం జరిగింది. ఈ శుభకార్యంలో వనపర్తి రోడ్డు మాజీ మార్కెట్ చైర్మన్ మూలమల రాజేశ్వరమ్మ భీమ్ రెడ్డి , చంద్రకళ, సుధేష్ణ, సవిత పాల్గొని ఆశీర్వదించారు. అనంతరంమహబూబ్ నగర్ పట్టణంలోని వైట్ హౌస్ కన్వెన్షన్ లో జరిగిన పెళ్లి వేడుకలో అల్లిపురం సువర్ణ, అనంతరెడ్డి అడ్వకేట్ కూతురు శివాని , రవికిరణ్ రెడ్డి వివాహం వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకల్లోవనపర్తి జిల్లా సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి లు పాల్గొని నూతన వధూవరులను అశ్విరదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.



## ఒక్క రోజే 22 అక్రమ మోటార్లు స్వాధీనం

**కొనసాగుతున్న మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్**

**హైదరాబాద్, ఏప్రిల్ 29 (నమస్తే ఉదయం)**

హైదరాబాద్ మహా నగరంలో నల్లాలకు అక్రమంగా మోటార్ల తో నీటిని తోడుతున్న వారిపై దాడులు కొనసాగుతున్నాయి. వరుసగా రెండు రోజుల్లో జలమండలి అధికారులు క్రమంగా తనిఖీలు నిర్వహించారు. జలమండలి పైపులైనుకు నేరుగా విద్యుత్ మోటార్లు బిగించి నీటిని అక్రమంగా తోడుతున్న 22 మోటార్లు సీజ్ చేసారు.మంగళవారం రోజున ఓ అండ్ ఎం డివిజన్ 22, హైదర్ నగర్ వార్డు పరిసర ప్రాంతాల్లో 11 గంటల సమయంలో పర్యటించి నీటి సరఫరా సమయంలో పర్యటించి పైపులైనుకు అక్రమంగా బిగించిన 9 మోటార్లను స్వాధీనం చేసుకున్నారు.అలాగే రాత్రి 8 గంటల నుండి 11 గంటల వరకు విజిలెన్స్ బృందం సంబంధిత మేనేజర్‌తో కలిసి గాయత్రి నగర్ వార్డ్‌లో గాయత్రి నగర్ కాలనీ, జ్యోతి నగర్ కాలనీ, గాయత్రి నగర్ ఇండోర్ స్టేడియం కాలనీ ప్రాంతాల్లో మోటార్లు స్వాధీనం డ్రైవ్ నిర్వహించి 13 అక్రమ మోటార్లను స్వాధీనం చేసుకున్నారు.ఎవరైనా వినియోగదారులు ఇలా తమ నల్లాలకు మోటార్లు బిగించి పట్టుబడితే.. వారిపై జలమండలి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు మోటార్లు సీజ్ చేస్తారు. రెండోసారి మోటార్లు బిగిస్తే రూ.5 వేలు జరిమానా విధించి కేసులు నమోదు చేస్తారు. కాబట్టి వినియోగదారులెవరూ నల్లాకు మోటార్లు బిగించవద్దని జలమండలి విజ్ఞప్తి చేస్తోంది.ఒకవేళ తక్కువ ప్రెజర్ తో నీరు సరఫరా అయినా.. లేదా నీటి సరఫరాలో ఏవైనా ఇతర సమస్యలు తలెత్తినా.. తమకు దగ్గర్లోని సంబంధిత మేనేజర్, డీజీఎం, జీఎం అధికారులను సంప్రదించాలి. లేదా జలమండలి కస్టమర్ కేర్ నంబరు 155313 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. వాటిపై తప్పకుండా తగిన చర్యలు తీసుకుని సమస్యల్ని పరిష్కరిస్తారు.

## తాగునీటి సరఫరాలో అంతరాయం

**హైదరాబాద్, ఏప్రిల్ 28 (నమస్తే ఉదయం)**

జలమండలి ఆసిఫ్‌నగర్ ఫిల్టర్ బెడ్స్‌లో ఉన్న 1.36 ఎంఎల్ సామర్థ్యం గల పాత బ్యాలెన్సింగ్ ట్యాంక్ శుభ్రపరిచే పనులను చేపడుతున్నారు.ఈ పనులను మే రెండవ తేదీన ( శనివారం) ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు అనగా3 వ తేదీ అదివారం ఉదయం 6 గంటల వరకు చేపట్టనున్నారు. ఈ 24 గంటలు కింద పేర్కొన్న కొన్ని ప్రాంతాల్లో లో ప్రెజర్ తో నీటిసరఫరా, మరికొన్ని ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం కలుగుతుంది.

**అంతరాయం ఏర్పడే ప్రాంతాలు:**

డివిజన్ 13

1. ాడవీ డివిజన్-శ××× (గోషామహల్ ఉ కార్వాన్ సర్కిల్): పరిధిలో -- రెడ్ హిల్స్, నాంపల్లి, మల్లేపల్లి, సీతారాంబాగ్, గోడేకీ ఖబర్, హిందీ నగర్, అసెంబ్లీ, సెక్రటేరియట్ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్, ఆదర్శనగర్, సౌత్ సెంట్రల్ రైల్వే, నాంపల్లి, గన్‌ఫౌండ్రీ.
2. ాడవీ డివిజన్-శ×ఎ (గోల్కొండ జోన్): పరిధిలో చింతల్ బస్తీ, విజయనగర్ కాలనీ, ఓల్డ్ మల్లేపల్లి, ఆసిఫ్‌నగర్, అహ్మద్ నగర్
3. ాడవీ డివిజన్-శఎ×× (కవాడిగూడ సర్కిల్): పరిధిలో కవాడిగూడ వార్డ్, గాంధీనగర్ వార్డ్, దోమలగూడ.
4. డివిజన్ 15లిాడవీ డివిజన్-శఎ (జూబ్లీహిల్స్ సర్కిల్):లి పరిధిలో బంజారాహిల్స్ వార్డ్.

పైన పేర్కొన్న ప్రాంతాల వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోగలరని సూచించారు.



## అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తాం

**కలెక్టర్ నారాయణరెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29 (నమస్తే ఉదయం)**

నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సమావేశమయ్యారు. బుధవారం నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డిస్ట్రిక్ట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, 252 జీఓకు అనుగుణంగా నియమ, నిబంధనలు పాటించాలని సూచించారు. మీడియా ప్రతినిధులు ప్రజలకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల సమాచారం చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. అక్రిడిటేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని నియమ నిబంధనలు పాటించాలని, ఎప్పటికప్పుడు కమిటీ సభ్యులతో అన్ని విషయాలు చర్చించి ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు.సమావేశంలో డీపీఆర్ఓ బాలేశ్వరి, డిస్ట్రిక్ట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కె.శ్రీకాంత్ రెడ్డి, శేఖర్ ఉప్పరి, సయ్యద్ ఇక్రముల్లా హుస్సైని, అన్నవరపు శేఖర్ బాబు, మహ్మద్ సిరాజ్, గంజి ప్రదీప్ కుమార్, సిహెచ్.రాంరెడ్డి, ఎం.శ్రీనివాస్, యు.శివ కుమార్, రొయ్యల రాజు, ఏ ఈ ఐ ఈ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో సోషల్ వెల్ఫేర్ పాఠశాలల విద్యార్థుల ప్రభంజనం

**నర్మెట బాలికల పాఠశాల విద్యార్థి బి. బిందు 571/600 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచింది**

**పాలకుర్తి, జఫర్గడ్ బాలికల పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29(నమస్తే ఉదయం):**

జిల్లా లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు బుధవారం వెలబడిన పదవ తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారని డీసీఓ పి.శ్రీనివాస్ రావు బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లా లో మొత్తం ఐదు సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలోని విద్యార్థులలో నర్మెట బాలికల పాఠశాల లో చదువుతున్న బి.బిందు 571/600 మార్కులతో మొదటి స్థానంలో నిలిచిందని, రెండవ స్థానంలో జఫర్గడ్ బాలికల పాఠశాలలో చదువుతున్న తుమ్మల సహస్ర 555/600, మూడవ స్థానంలో స్టేషన్ఘన్పూర్ బాలురుల పాఠశాలలో చదువుతున్న బి నిఖిల్ 542/600, నాలుగవ స్థానంలో పాలకుర్తి బాలికల పాఠశాలలో చదువుతున్న వై.నవ్య 540/600, ఐదవ స్థానంలో జనగామ బాలురుల పాఠశాలలో చదువుతున్న బి.యశ్వంత్ కుమార్ 536/600 మార్కులు సాధించారన్నారు జనగామ బాలురుల పాఠశాలలో 53 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 52 మంది ఉత్తీర్ణత సాధించి. 98.11 శాతం, స్టేషన్ ఘనపూర్ బాలురుల పాఠశాలలో పాఠశాలలో 67 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 66 మంది ఉత్తీర్ణత సాధించి. 98.55 శాతం,పాలకుర్తి బాలికల పాఠశాలలో 78 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 78మంది ఉత్తీర్ణత సాధించి. 100 శాతం, జఫర్గడ్ బాలికలు పాఠశాలలో 75 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 75 మంది ఉత్తీర్ణత సాధించి. 100 శాతం, నర్మెట బాలికల పాఠశాలలో 62 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 61 మంది ఉత్తీర్ణత సాధించి. 98.39 శాతం, నమోదు చేసుకున్నారని తెలిపారు. విద్యార్థుల పట్టుదలతో, ఆయా పాఠశాలల ప్రిన్సిపల్ పర్యవేక్షణలో, ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల సహకారంతో ఈ ఫలితాలు వచ్చాయని, విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానం లో నిలిచి చదువుకున్న విద్యాసంస్థకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

## నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులను చేపట్టాలి

**పాపిరెడ్డి నగర్ బస్తీ అధ్యక్షుడు చంద్ర రెడ్డి**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 29 (నమస్తే ఉదయం)**



పాపిరెడ్డి నగర్ లో కొనసాగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తిచేసి ప్రజల అందుబాటులోకి తీసుకురావాలని బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. ఇటీవల ప్రారంభమైన డ్రైనేజీ నిర్మాణ పనులను బుధవారం జలమండలి డిజిఎం శ్రీనివాస రాజు, మేనేజర్ అనిల్ తదితరులతో కలిసి చంద్రారెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో కే. యాదగిరి, పి.శంకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, యు.జి. డి సూపర్వైజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా ఫలితాల నేపథ్యంలో విద్యార్థినీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు విన్నపం

**ఫలితం ఏదైనా బిడ్డలను అక్కున చేర్చుకోండి.. మార్కులు జీవితాన్ని శాసించలేవు!!.. ఈ ఫలితాలు మీ జీవిత గమనాన్ని శాసించేవి కావు, మీ ప్రయాణంలో ఇదొక చిన్న మలుపు మాత్రమే.. ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 30 (నమస్తే ఉదయం)**




ఇటీవలి ఇంటర్మీడియట్ ఫలితాల తర్వాత కొన్ని నిండు ప్రాణాలు అర్థాంతరంగా గాలిలో కలిసిపోవడం నన్ను తీవ్రంగా కలిచివేసిందని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్ అన్నారు. బుధవారం పదవ తరగతి పరీక్ష ఫలితాలు విడుదలైన నేపథ్యంలో గొల్ల జాన్ మాట్లాడుతూ మార్కులు తక్కువ వచ్చాయని లేదా విఫలమయ్యామని ప్రాణాలు తీసుకోవడం ఏ సమస్యకూ పరిష్కారం కాదు, అది మీ కుటుంబాలకు తీరని శోకాన్ని మాత్రమే మిగులుస్తుందని అన్నారు. ఓటమి అనేది గెలుపుకు తొలిమెట్టు కావాలే తప్ప, జీవితానికి ముగింపు కాకూడదని ప్రతి విద్యార్థి గుర్తుంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులకు ఒక మనవి... మీ ఆశలను, అంచనాలను పిల్లలపై భారంగా మోపి వారిని ఒత్తిడికి గురిచేయకండి. ఫలితం ఏదైనా సరే, మీ పిల్లలను ప్రేమగా అక్కున చేర్చుకోండి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపాలని అన్నారు. మార్కుల కంటే మీ పిల్లల ప్రాణం, వారి చిరునవ్వు మీకు అత్యంత ముఖ్యం. ఫలితాల తర్వాత పిల్లల ప్రవర్తనను నిశితంగా గమనించండి, వారు ఒంటరిగా ఉన్నా, మౌనంగా ఉన్నా వారి వెన్నంటి ఉండి ధైర్యం చెప్పండి. అవసరమైతే మీ పనులన్నీ పక్కన పెట్టి, ఒక రోజంతా వారితో గడిపి, వారి మనసులోని భయాన్ని పోగొట్టాలని తల్లిదండ్రులకు మనవి చేశారు. ఉపాధ్యాయులు కూడా ఈ సమయంలో విద్యార్థులతో సంభాషించి, ఫెయిల్యూర్ అనేది తాత్కాలికమేనని, భవిష్యత్తులో ఎన్నో అవకాశాలు ఉంటాయని భరోసా కల్పించాలి. చదువులో వెనుకబడిన ఎందరో వ్యక్తులు పట్టుదలతో శ్రమించి నేడు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన స్థాయికి చేరుకున్నారన్న నిజాన్ని ఎవరూ మరువవద్దని తెలిపారు. పరీక్షల కంటే ప్రాణం గొప్పది, మీ వెనుక ఒక కుటుంబం ఉందని, మీ కోసం వారు తపిస్తున్నారని ఆలోచించండి. ఏ చిన్న ఆందోళన కలిగినా మీ తల్లిదండ్రులతో లేదా ఆత్మీయులతో పంచుకోండి. ప్రతికూల ఫలితాలు వచ్చినా ధైర్యంగా ఎదుర్కొని ఉజ్వల భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని మనస్ఫూర్తిగా గొల్ల జాన్ కోరుకున్నారు.

## కూకట్ పల్లి రామాలయం వద్ద 27 అడుగుల ఏకశిల శ్రీ గరుడ, హనుమద్ మూర్తుల స్థాపన మహోత్సవం

**ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 29 (నమస్తే ఉదయం)**



కూకట్ పల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి రామాలయం వద్ద 27 అడుగుల ఏకశిల శ్రీ గరుడ, హనుమద్ మూర్తుల స్థాపన మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా గ్రామ ప్రజలచే విగ్రహమూర్తులకు క్షీరాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే వివేక్, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ 440 ఏళ్ల చరిత్ర గల ఈ కూకట్ పల్లి రామాలయం వద్ద శ్రీ గరుడ, హనుమద్ మూర్తుల స్థాపనతో కూకట్ పల్లి దేదీప్యమానంగా వెలుగుతోందని, గ్రామస్తులు సహకారంతో ఈ కూకట్ పల్లి రామాలయాన్ని పునర్నిర్మించుకుని ఆ సీతారామ చంద్రులు ఆశీస్సులు పొందామని... ప్రజలంతా కూడా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో పల్లెలు పాడిపంటలతో కళకళలాడుతూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో దేవాలయము చైర్మన్ ఎన్. శ్రీనివాస్ రావు, (చిన్న తులసి) నియోజక వర్గం కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్లు మాధవరం రోజాదేవి రంగారావు, ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, తూము శ్రావణ్ కుమార్, పండాల సతీష్ గౌడ్, పగుడలా శిరీష బాబురావు,, మహేశ్వరీ శ్రీహరి, మాజీ చైర్మన్స్, నాయకులూ , మహిళలు భారీగా పాల్గొన్నారు.

# విద్యార్థులు బాధ్యత గల పౌరులుగా ఎదగాలి

**ఉన్నత లక్ష్యాలతోనే ఉజ్వల భవిష్యత్తు.**

**టీనేజ్ లో ఆకర్షణలపట్ల అవగాహన అవసరం.**

**వ్యసనాలకు దూరంగా ఉంటేనే మంచి భవిష్యత్తు.**

**విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29(నమస్తే ఉదయం)**




విద్యార్థులు టీనేజ్ లో కలిగే ఆకర్షణల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అవగాహనతో ముందుకెళ్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారోత్సవాలను పురస్కరించుకొని బుధవారం గోనుపాడులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు బాలల భద్రత, రక్షణ, దత్తత, ఆఫ్టర్ కేర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత క్షణికావేశంలో దారి తప్పితే వారి జీవితం మొత్తం అంధకారం అవుతుందన్నారు. విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉంటే మంచి పౌరులుగా ఎదగవచ్చన్నారు. గత రెండేళ్లుగా జోగులాంబ గద్వాల జిల్లాలో పోక్సో కేసులు పెరుగుతున్నాయని, చిన్నారుల భద్రత విషయంలో తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందన్నారు. అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు వృత్తి విద్య కోర్సులను అవగాహనతో నేర్చుకుంటే ఉద్యోగాలే కాకుండా ఇతర వృత్తుల్లోనూ రాణించవచ్చన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు ప్రతి ఒక్కరికి రాకపోయినా నిరుద్యోగులు ప్రైవేట్ రంగంలోనూ రాణించేందుకు ప్రభుత్వం అనేక ఉపాధి అవకాశాలను కల్పిస్తోందన్నారు. గద్వాలలో అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)ను ప్రారంభించడం జరిగిందని, విద్యార్థులు తాము ఎంచుకున్న రంగాల్లో రాణించేందుకు అవసరమైన నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తమ తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా విద్యార్థులు కేరీరును మలుచుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం డ్రగ్స్ నివారణ పై, పిల్లల భద్రతపై ముద్రించిన పలు గోడ పత్రికలను కలెక్టర్, ఇతర అధికారులు విడుదల చేశారు. అంతకుముందు పలువురు విద్యార్థులు మాట్లాడారు. సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రదీప్ విద్యార్థులకు డ్రగ్స్, ఇతర అంశాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ సునంద, కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్, బాలల సంరక్షణ అధికారి నరసింహ, ఇతర అధికారులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733